## మూడేళ్లలో పి.కౌకుంట్ల పంచాయతీకు రూ.54 కోట్లు ఇచ్చిన ప్రభుత్వం..!

**- త్వరలో మరో 40 లక్షల రూపాయలు పంచాయతీకు ఇస్తున్నాం**

**- జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేయిస్తాం**

**- విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



పి.కౌకుంట్లలో విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సొంత పంచాయతీ పి.కౌకుంట్లకు వివిధ పథకాల ద్వారా 18,638 మంది ప్రజలకు 54 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పంచాయతీలోని సచివాలయం-1 పరిధిలో 10,638 మందికి 28 కోట్ల రూపాయలు, సచివాలయం-2 పరిధిలో 8,000 మందికి 26 కోట్ల రూపాయలు ప్రయోజనం చేకూరిందన్నారు. మండల పరిధిలోని చిన్న కౌకుంట్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. త్వరలోనే పి.కౌకుంట్ల పంచాయతీకు 40 లక్షల రూపాయలను వివిధ మౌళిక వసతుల కల్పనకై ఇవ్వడం జరుగుతోందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ కొళాయి వేసి రక్షిత మంచినీటి అందించే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సీయం జగన్ రాష్ట్రంలో 175 స్థానాలకు 175 స్థానాలు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అందుకు అనుగుణంగా తాము పనిచేస్తున్నామన్నారు. ప్రజలకిచ్చిన మాటను నూటికి నూరు శాతం నెరవేర్చాలని కంకణం కట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో నూటికి నూరుశాతం వైసీపీ విజయం ఖాయమని వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు ఎంపీపీలు చందా చంద్రమ్మ, కరణం పుష్పావతి, రమావత్ దేవిబాయి, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, బెస్త, ఎంబీసీ, కురుబ, కమ్మ కార్పొరేషన్ల డైరెక్టర్లు కె.వి.రమణ, జోగి వెంకటేష్, కె.గోవిందు, బి.తేజోనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలుగా చిరు ధాన్యాల సాగు లాభదాయకం..!

**- జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్**

**- వెలిగొండలో పర్యావరణంపై రైతులకు అవగాహన సదస్సు**



రైతులకు సూచనలిస్తున్న జైకిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త :** ప్రత్యామ్నాయ పంటలుగా చిరుధాన్యాల సాగు ఎంతో లాభదాయకమని జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ అన్నారు. మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో బుధవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు పర్యావరణం, చిరు ధాన్యాల ప్రాముఖ్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు వయసు దాటిన విశ్రాంత రైతులను శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర ్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి చక్కటి మార్గం చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహారం తీసుకోవడమేనన్నారు. చిరు ధాన్యాలు మనిషి శరీరం రోగాల బారినపడకుండా దివ్య ఔషదంగా ఉపయోగపడుతుందన్నారు. రైతులు తమ పొలాల్లో వాణిజ్య పంటలతోపాటు చిరు ధాన్యాలను సాగు చేసుకొని తమ సొంతానికైనా వినియోగించుకోవాలని సూచించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగమల్లి అక్రాంత్ ఋషి తదితరులు పాల్గొన్నారు.

## నాని నేతృత్వంలో వల్లూరు గ్రామ పంచాయితీ కాంగ్రెస్ కైవసం



ఎన్నికైన వారిని సాన్మనించిన దృశ్యం

**పావగడ, జూలై 19 ప్రభాతవార్త :** కాలగా కాలంలోని వల్లూరు గ్రామ పంచాయితీ రెండో విడత అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు బుధవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షురాలుగా వెంటమ్మనహళ్లికి చెందిన ప్రభావతమ్మ, ఉపాధ్యక్షురాలుగా ఇంటూ రాయినపల్లికి చెందిన మంజులమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పంచాయితీలో 14 మంది సభ్యులు ఉండగా అధయక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి హనుమంతప్ప తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నాని మాట్లాడుతూ.. ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్ సహకారంతో వల్లూరు గ్రామ పంచాయితీని తాలూకాలోనే ఆదర్శ గ్రామ పంచాయితీగా అభివృద్ధి చేస్తామని గ్రామ పంచాయితీలోని అన్ని గ్రామాలలోని ప్రజలకు మూలభూత సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ మెంబర్లు లక్ష్మీదేవి, ఎర్రిస్వామి, అనూష, గంగమ్మ, ఉమ సలీంబీబీ, కవిత, జయమ్మ, సుధా, శరత్‌బాబు, బివి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నకేశవ, బొమ్మయ్య, చక్రప్ప, భరత్, అశోక్, ముత్యాలప్ప, బావిరెడ్డి, పాతన్న తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచా పేలుస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## పళ్లవళ్లి గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షునిగా దినేష్‌కుమార్ ఎన్నిక



నూతన అధ్యక్షుడు దినేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**పావగడ, జూలై 19 ప్రభాతవార్త :** నాగలమడక హోబిళిలోని పళవళ్లి గ్రామ పంచాయితీకి రెండో విడత అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు బుధవారం జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షునిగా దినేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా అనసూయలు ఎన్నికైనారు. గ్రామ పంచాయితీలో 17 మంది మెంబర్లు ఉండగా దినేష్‌కుమార్‌కు 9 ఓట్లు, సుబ్బానాయక్‌కు ఎనిమిది ఓట్లు రావడంతో ఒక్క ఓటుతో దినేష్‌కుమార్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ఏడి రంగనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దినేష్‌కుమార్ మాట్లాడుతూ.. తమ విజయానికి కృషి చేసిన కాంగ్రెస్‌పార్టీ నాయకులకు, గ్రామ పంచాయితీ మెంబర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్, మాజీ మంత్రి వెంకటరమణప్పల మార్గదర్శకత్వంలో గ్రామ పంచాయితీ మెంబర్ల సహకారంతో పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## పోరాటాల ద్వారానే ఇళ్ల స్థలాలు సాధన

**- ఐద్వా మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు దిల్షాద్**



మాట్లాడుతున్న దిల్షాద్

**పెనుకొండ, జులై 19 ప్రభాతవార్త :** పోరాటాల ద్వారానే ఇళ్ల స్థలాల సాధన సాధ్యమవుతుందని ఐద్వా మహిళ సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు దిల్షాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ఆవరణంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేద మహిళలతో ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గౌతమి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కియా, ఇతర పరిశ్రమలు పెనుకొండ పట్టణం చుట్టూ రావడతంఠ పేదల సొంతింటి కల గగనమైందన్నారు. భూముల విలువ అమాంతం పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే బాడుగ ఇంటిలో ఉంటూ రోజువారి కూలీ పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకోవడమే భారమై బాడుగలు కట్టుకోలేని దీనిస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలు కొంత మంది రాజకీయ పలుకుబడి ఉపయోగించి ఆక్రమించుకుంటున్నారని ఆమె ఆరోపించారు. సబ్ కలెక్టర్ చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. వందలాది మంది ఇళ్లులేని నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అధికారుల నుంచి స్పందన లేదని మండిపడ్డారు. సమస్యల పరిష్కారం పట్ల మహిళలు చైతన్యంతో పోరాడి సంఘటితం కావాలన్నారు. జిల్లా కార్యదర్శి గౌతమి మాట్లాడుతూ.. ఇల్లులేని నిరుపేద మహిళలు అనేక నిరసనలు, విజ్ఞప్తులు చేసిన అధికారుల్లో చలనం లేదన్నారు. స్థలాలు సాధజంచుకోవడం అంటే గుడిసెలు వేయడమే మార్గమన్నారు. అనంతరం తహశీల్దారును కలిసి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకునే తొమ్మిది నెలలు పూర్తైందన్నారు. తక్షణం స్థలాలు చూపించాలని లబ్దిదారులతో కలిసి తహశీల్దారు స్వర్ణలతను నిలదీశారు. పై అధికారుల నుంచి ఇంకా ఆదేశాలు రాలేదని వచ్చిన వెంటనే పరిష్కారం చేస్తానని తహశీల్దారు పేర్కొన్నారు. మూడు రోజుల్లో పరిష్కరించకపోతే ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటామని వారు తహశీల్దారుకు చెప్పారు. అనంతరం ఇండ్ల స్థలాల సాధన కోసం ఐద్వా మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శిలుగా జిగిని, ముబినలతోపాటు పట్టణ కమిటీ సభ్యులుగా 12 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, సిపిఎం పార్టీ స్థానిక నాయకులు తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డులో ఓటర్ జాబితాను పరిశీలించండి

**- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం, జూలై 19, ప్రభాతవార్త:** పట్టణంలోని అన్ని వార్డులలో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి దొంగ ఓట్లను, డబుల్ ఓట్లను గుర్తించి వాటిని తొలగించే దిశగా అధాకారుల దృష్టికి తీసుకురావాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారి స్వగృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధ్యతగా అర్హులైన వారిని ఓటరు జాబితాలోకి చేర్పించాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని వారు తెలిపారు. 104 బూతులకు ఓటరు పరిశీలన సభ్యులుగా పార్టీ నాయకులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒకరికి రెండు ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు, ఇంకను తోలగించక పోవడం, డబుల్ ఎంట్రీ లాంటివి తప్పని సరిగా పరిశీలించాలని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకే జగనన్న సురక్ష కార్యక్రమం



సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం, జూలై 19, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కరం కొరకే జగనన్న సురక్ష కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆ కార్యక్రమాలను గ్రామ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకున్నప్పుడే ఫలితం ఉంటుందని ప్రత్యేక అధికారి చాంద్ బాషా, జిల్లా నోడల్ అధికారి శివారెడ్డి, ఎంపిడిఓ సౌజన్య కుమారి, విస్తరణ అధికారి మమతా దేవి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని తుమ్మల గోట్లురు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంను నిర్వహించారు. తుమ్మల సర్పంచ్ ఈశ్వరమ్మ, పుల్లమ్మ, ఉప సర్పంచ్ దివాకర్‌రెడ్డి, ఎంపిటిసి చెన్న కృష్ణమ్మ, గొట్లురు సర్పంచ్ రమాదేవిల ఆధ్వర్యంలో జరిగింది. గత ఏడురోజులుగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అందరూ కలసి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న 11 రకాల సర్వీసులను గూర్చి వివరించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మలలో ప్రత్యేక అధికారి చాంద్ బాషా, జిల్లా నోడల్ అధికారి శివారెడ్డి, ఎంపిడిఓ సౌజన్య కుమారి, విస్తరణ అధికారి మమతా దేవి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. తుమ్మలలో 912 సర్వీసులను అదేవిధంగా గోట్లురులో 1191 సర్వీసులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోట్లురు మారుతి, పిట్టా నరసింహులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మురళి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఇంటిగ్రేటేడ్ శిక్షణ కార్యక్రమం

**అమరాపురం, జూలై 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి ఇంటి ఆవరణం నందు ఇంటిగ్రేటేడ్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గణేష్, మండల ప్రధాన కార్యధర్శి గౌడనకుంట జయరామప్పలు తెలిపారు. కావున ఈ కార్యక్రమం నందు మండలంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, ప్రాధాన కార్యదర్శులు, గృహ సారదులు, పార్టీ ముఖ్య నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు తప్పక హాజరు కావాలని వారు కొరారు.

## సచివాలయ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా దుర్గ

**కనగానపల్లి, జులై 19 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సచివాలయంకు బుధవారం సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా దుర్గ బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఈమె తాడిమర్రి మండలం దాడితోట 1 సచివాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై రావడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ బాబావలి ఆత్మకూరు మండలం సనప సచివాలయంకు బదలీ అయ్యారు. దుర్గ మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో ఉన్న అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

## పెద్ద కౌకుంట్లలో అట్టహాసంగా గడప గడపకు మన ప్రభుత్వం..!

**- కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు గజ మాలతో స్వాగతం పలుకుతున్న స్థానిక వైసీపీ నాయకులు



స్థానిక సమస్యలపై ఆరా తీస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్ద కౌకుంట్లలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఆయన ర్యాలీగా వెళ్లి దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులతో కలిసి చిన్నకౌకుంట్లలో ఇంటింటికీ వెళ్లి గడిచిన 4 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వ్యక్తిగత లబ్దిని వివరించే బ్రోచర్లను పంపిణీ చేశారు. స్థానిక సమస్యలపై ఆరా తీసిన ఆయన వాటి పరిష్కారానికి సంబంధితశాఖల అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.చంద్రమౌళి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు ఎంపీపీలు చందా చంద్రమ్మ, కరణంపుష్పావతి, రమావత్‌దేవిబాయి, మార్కెట్‌కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, బెస్త, ఎంబీసీ, కురుబ, కమ్మకార్పొరేషన్ల డైరెక్టర్లుకె.వి.రమణ, జోగి వెంకటేష్, కె.గోవిందు, బి.తేజోనాథ్, హౌసింగ్ డీఈఈ హనుమన్న, పంచాయతీకార్యదర్శి వెంకటేష్, వీఆర్ఓ నాయుడు, సర్పంచులు వీరాంజినేయులు, సిద్దప్ప, వంశీకృష్ణ, శివమ్మ, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, పెన్నహోబిళం దేవస్థాన ం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, నాయకులు హావళిగి భరత్‌రెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, రాజేష్, పామిడి సలీమ్, కౌకుంట్ల వైసీపీ నాయకులు వసంతమ్మ, మలికేసు, ఆనంద్, ఉమాకాంత్‌రెడ్డి, భీమలింగప్ప, రామన్న, చిన్నఎర్రిస్వామి, చెన్నమల్లారెడ్డి, మోపిడి ఎర్రిస్వామి, సిద్దయ్య, రాము, భీమలింగప్ప, పరికి రామాంజినేయులు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ రెగ్యూలర్ ఎంపీడీఓగా వరలక్ష్మి?

**- ఓడి చెరువు నుండి ఇక్కడికి బదిలీ**

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త :** ఉరవకొండ మండల రెగ్యూలర్ ఎంపీడీఓగా ఓబులదేవర చెరువు ఎంపీడీఓ పనిచేస్తున్న వరలక్ష్మిను నియమించినట్లు తెలిసింది. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న వెంకటనాయుడు రాజకీయ కారణాలతో అర్ధాంతరంగా బదిలీ అయిన తరువాత ఉరవకొండ మండలానికి దాదాపు మూడేళ్ళుగా రెగ్యూలర్ ఎంపీడీఓ లేకపోగా ఈఓఆర్‌డీలే ఇంచార్జులుగా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈఓఆర్‌డీగా ఉన్న చంద్రమౌళి ప్రస్తుతం ఇంచార్జ్ ఎంపీడీఓగా పూర్తీ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రెండు రోజుల్లో జిల్లా పరిషత్ నుంచి ఉత్తర్వులు వెలువడస్తున్నాయని సమాచారం.

## రాయంపల్లి గ్రామంలో డెంగ్యూపై అవగాహన ర్యాలీ

**- ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని పిలుపు**



గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో బుధవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డెంగ్యూ అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, సూపర్‌వైజర్ శేఖర్ మాట్లాడుతూ పగటిపూట కుట్టే టైగర్ దోమవల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, డెంగ్యూ జ్వరం వస్తే తలనొప్పి వొళ్ళు, కీళ్ళు, కండరాల నొప్పులు వచ్చి కంటిపాప లోపల ఎర్రగా మారి కనుగుడ్డు అటూ ఇటూ తిప్పలేక పోవడం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. దోమలు మంచి నీటిలో గుడ్లు పెట్టి అభివృద్ధి చెందుతాయని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. జ్వరంవచ్చిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమ తెరలు వినియోగించాలని, రాత్రిళ్లు వేపాకు పొగవేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం సలీమా బేగం, ఎంఎల్‌హెచ్‌పీ రూప, ఆరోగ్య కార్యకర్త నిమ్మల వెంకటేశులు, సీఓ భగవాన్‌దాస్, పంచాయతీ కార్యదర్శి హనుమంతరెడ్డి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినీ మేనిఫెస్టో గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, జూలై 19 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ గత మే నెలలో మహానాడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను గ్రామాలలో ప్రజల వద్దకు వెళ్లి విస్తృతంగా రొళ్ల, అగళి, మడకశిర, మండలాల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు బూతుస్థాయి నాయకులు, మండల కమిటీ యూనిట్ ఇన్‌చార్జ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి చేస్తున్న మోసాలు, అక్రమాల గురించి గ్రామాలలో ప్రజలకు తెలియజేసి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలియజేశారు. నాలుగున్నరన సంవత్సరాలుగా గ్రామాల్లో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి ఏ మాత్రం చేపట్టలేదని రహదారులన్నీ గుంతలమయంగా మారిపోయి పాదచార్లు నడిచి వెళ్లడం కోసం కష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనోహార్, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**అగళి, జులై 19 ప్రభాతవార్త :** రొళ్ల గురుకుల పాఠశాల పరిధిలో జరిగిన రూరల్‌గర్ల్స్ అథ్లెటిక్‌లో అగళి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 100 మీటర్ల పరుగు పందెంలో దర్శిని, లాంగ్ జంప్‌లో ఉషా, 400 మీటర్స్‌లో అనుష, సుధ, మాయ, దర్శినిలు ప్రతిభ కనబర్చి మెడల్స్‌ను సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులపట్ల ప్రిన్సిపాల్ చక్రధర్, పిఈటి నారాయణస్వామి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. రాబోవు పోటీల్లో కూడా ఇలానే ప్రతిభను కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.



ప్రతిభ చూపిన విద్యార్థులు వీరే ←

## ఎం.కొత్తపల్లి గ్రామంలో తెగుళ్లు సోకిన పత్తి పంటను పరిశీలించిన బి.కె



పత్తి పంటను పరిశీలిస్తున్న బికె పార్థసారథి

**రొద్దం, జూలై 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎం.కొత్తపల్లి గ్రామంలో తెగుళ్లు సోకిన పత్తి పంటలను పరిశీలించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ బి.కె.పార్థసారథి. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు గ్రామాల్లో తిరిగి రైతు వేసిన పంటలను పరిశీలించి ఈ క్రాప్ బుకింగ్ చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 25,000 రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, పై అధికారులతో చరవాణిలో మాట్లాడి అధికారులను గ్రామాల్లో పంపించి పంట కొత్త ప్రయోగాలు చేయించేలా కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసి వెంటనే రైతులను కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, అశ్వర్థనారాయణ, హరీష్, సర్పంచ్ నాగరాజు, మంజు, చంద్రశేఖర్ నాయుడు, చంద్ర, అక్బర్, నారాయణప్ప, ఈరప్ప, ధనుంజయ, సోమశేఖరప్ప, కాష్టప్ప, ప్రభాకర్, రాజప్ప, హరి, రొద్దకాంపల్లి నారాయణ, నాగరాజు, చిన్న సుబ్బరాయుడు, ముత్యాలు, అంజి, మల్లయ్య, బాబు, సత్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సచివాలయం కార్యదర్శికి ఆత్మీయ వీడ్కోలు



కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

**విడపనకల్లు, జూలై 19 ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన గ్రామ సచివాలయం ఉద్యోగుల బదిలీల్లో భాగంగా మండల కేంద్రంలోని సచివాలయం పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ వి.ఎం వసుంధర వెలిచలమాల ఎన్‌పి కుంట మండలానికి, ఏఎన్ఎం శ్రావణి మ్యూచువల్ బదిలీ ద్వారా పాల్తూరుకు వెళుతున్నందున బుధవారం సాయంత్రం విడపనకల్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలోని సమావేశాన్ని ఏర్పాటు చేసి అధికారులు సహ ఉద్యోగులు వారికి వీడ్కోలు చెబుతూ అభినందనసభ నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాష మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో అంకిత భావంతో పనిచేశారన్నారు. ముఖ్యంగా శానిటేషన్ విషయంలో వారు అందించిన సహకారం అభినందనీయమన్నారు. ఈ అభినందనసభలో పంచాయతీ కార్యదర్శి మునాఫ్, రెవెన్యూ అధికారి ప్రహ్లాద, లైబ్రేరియన్ ఎం.శ్రీనివాసులు, డిజిటల్ అసిస్టెంట్ నిఖిల్‌కుమార్, అసిస్టెంట్ సౌమ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్వాతి, మహిళా పోలీసు నిహారిక, పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించండి



పండ్ల తోటలను పరిశీలిస్తున్న ఎండిఓ

**తాడిమర్రి, జులై 19 ప్రభాతవార్త :** మండలంలో పండ్ల తోటల పెంపకాన్ని మరింత స్థాయిలో రైతుల్లో ఉత్తేజం కలిగించి పండ్ల తోటలవైపు మొగ్గుచూపేలా అధికారులు పని చేయాలని ఎండిఓ విజయలక్ష్మి కోరారు. బుధవారం మండల పరిధిలోని నార్సింపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పథకం కింద రైతులు వెంగమనాయుడు, నారాయణమూర్తి, పొలాల్లో మామిడి మొక్కలు నాటడానికి తీసిన గుంతలను ఆమె పరిశీలించారు. అనంతరం మండలప రిషత్ కార ఆయలయంలో జరిగిన హార్టికల్చర్ ఆఫీసర్లు ఉపాధి హామీ సిబ్బందతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐదు ఎకరాల్లోపు ఉన్న రైతులకు ప్రస్తుత సంవత్సరానికి 380 ఎకరాల్లో 140 మంది రైతులకు పండ్ల తోటల పెంపకానికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం వర్షాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి మంజూరు అయిన రైతులందరికీ అవగాహన కల్పించి త్వరితగతిన మొక్కలు నాటే కార్యక్రమాలను చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపిఓ సంజీవరెడ్డి, ఇంజినీరింగ్ కన్సల్ట్ అశోక్‌కుమార్‌రెడ్డి, ప్లాంటేషన్ సూపర్‌వైజర్లు, టెక్నికల్ సూపర్‌వైజర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గోరంట్ల సమస్యలు పరిష్కరించాలి

**- జడ్పి సమావేశంలో జడ్పిడిసి పాలే జయరాం నాయక్**



జడ్పి సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

**గోరంట్ల, జూలై 19, ప్రభాతవార్త:** గోరంట్ల సమస్యలను పరిష్కరించాలని బుధవారం జరిగిన అనంతపురం జడ్పి సమావేశంలో జడ్పిటిసి పాలే జయరాం నాయక్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోరంట్ల మండలంలో పంచాయతీ ఇంజనీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అక్కడికి ఇంజనీర్‌ను నియమించాలని, గోరంట్ల పట్టణ నడిబోడ్డున చిత్రావతి నది వంతెన కొత్త బ్రిడ్జి ఏర్పాటైన తర్వాత పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోనే అవకాశం ఉందనీ, పాత బ్రిడ్జి మీద రోడ్డు వేసి రాకపోకలు కొనసాగించాలని రోడ్డు వేయమని చెబితే నేషనల్ హైవే వారు ఆర్ అండ్ బికి సంబంధం అంటారని, ఆర్ అండ్ బి వాళ్లు నేషనల్ హైవేకి సంబంధం అంటారని జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మకు తెలిపారు. వెంటనే స్పందించిన చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ నేషనల్ హైవే వారిని పిలిపించి వారితో మాట్లాడుతూ గోరంట్లకు వెళ్లి జడ్పిటిసి పాలే జయరాం నాయక్‌ను స ంప్రదించి చిత్రావతి నది మీద ఉన్న పాత బ్రిడ్జిని పరిశీలించి ఎవరు పరిధిలోకి వస్తుందో చూసి వారు దానిపైన రోడ్డు వేసే దిశగా చూస్తామని అనంతరం ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇన్పుట్ సబ్సిడీ సకాలంలో అందజేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే చెందుతుంది. ప్రజలు ఇబ్బంది పడకూడదని వేరేశనగ వేయటకు సకాలంలో పంపిణి చేశారని అందుకు గోరంట్ల మండల రైతుల తరుపున ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జడ్పిటిసి పాలే జయరాం నాయక్ తెలిపారు.

## అసాంఘిక కార్యకలాలపై ఉక్కుపాదం

**-పట్టణ సిఐ హమీద్‌ఖాన్**

**తాడిపత్రిఅర్బన్, జూలై 19 ప్రభాతవార్త**




సిఐగా బాధ్యతలు చేపట్టిన హమీద్‌ఖాన్

తాడిపత్రి పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని పట్టణ సిఐ హమీద్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో వుంటూ నిరంతరం శాంతిభద్రతల విషయంపై పర్యవేక్షిస్తానన్నారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పట్టణంలో గుట్కా, మట్కా, జూదం వంటి వాటిపై ప్రత్యేక నిఘా వుంచుతామన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకుంటామన్నారు. అవాంఛనీయసంఘటనలు చోటు చేసుకోకుండా నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతరం గస్తీని చేపడతామని ఆయన తెలియచేశారు.

## ఓటరు జాబితాను ప్రకటించండి

**-టిడిపి మండల కన్వీనర్ రుద్రమనాయుడు**



వినతిపత్రం అందచేస్తున్న తేదేపా నాయకులు

**యాడికి, జూలై 19 ప్రభాతవార్త**

ఓటరు జాబితాను అధికారిక ంగా ప్రకటించాలని టిడిపి మండల కన్వీనర్ రుద్రమనాయుడు బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ బాలమ్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఓటరు జాబితా ఈ నెల 21వతేదీన అన్ని పార్టీల వారు సరిచూసుకునే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసిందని, ఈ ఓటరు జాబితాను అధికారికంగా విడుదల చేస్తే నాయకులు సరిచూసుకునే వెసులుబాటు వుంటుందని, కావునా ఓటరు జాబితాను అధికారికంగా విడుదల చేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల కన్వీనర్ రుద్రమనాయుడు, మాజీ ఎంపిటిసి దడియాల ఆదినారాయణ, గండికోట లక్ష్మణ్, మధురాజు పాల్గొన్నారు.

## కల్లూరు గ్రామంలో జగనన్న సురక్ష

**యల్లనూరు, జూలై 19 ప్రభాతవార్త**



దృవీకరణపత్రం అందచేస్తున్న అధికారులు

మండలంలోని కల్లూరు గ్రామంలోని సచివాలయంలో బుధవారం ఇఓఆర్‌డి విజయ శేఖర్ నాయుడు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓఆర్‌డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉప యోగకరమైం దన్నారు. 11 రకాల సర్వీసులు ఉచితంగా ఈ కార్య క్రమం ద్వారా అందిం చడం జరుగుతుందన్నారు. సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు ఇంటింటా పర్యటించి సేవలను వివరించి అర్హులైన వారు నష్టపోకుండా సంక్షేమ పథకాలు అందేలా చేయాలని తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ఉచితంగా దృవీకరణ పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శ్వేత, సర్పంచు నాగేంద్ర, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఎంపిపిగా రామిరెడ్డి



ఇన్‌చార్జ్ ఎంపిపి రామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**పెద్దపప్పూరు, జూలై 19 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఇన్‌చార్జ్ ఎంపిపిగా బొందలదిన్నె రామిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఎంపిడిఒ రామకృష్ణ ఆయనకు ఉన్నతాధికారుల నుండి వచ్చి బాధ్యతాపత్రాన్ని అందచేశారు.

ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం అధికారులు, సిబ్బంది, వైసిపి నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వర్థం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిలు అనిల్‌కుమార్‌రెడ్డి, కళావతి, కో ఆప్షన్ సభ్యులు హాజివలి, సర్పంచు వెంకటరాముడు, రంగేశ్వర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నపప్పూరు బాబు, జనార్థన్‌రెడ్డి, రామాంజినేయులు, అశోక్‌రెడ్డి, పురుషోత్తం, కమలాకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సింగనగుట్టపల్లి గంగరాజు, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సాయినాగశ్రీ

**యల్లనూరు, జూలై 19 ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కల్లూరు సచివాలయంలో బుధవారం లింగ నిర్ధారణపై డాక్టర్ సాయినాగశ్రీ ఆధ్వర్యంలో అవగాహన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర భంగా డాక్టర్ మాట్లాడుతూ పిసి అండ్ పిఎన్‌డిటి చట్టం 1994లో మొదలై 1996లో చట్టం చేయడం జరిగిందన్నారు.

లింగనిర్ధారణ చేసిన వారు మరియు చేయించుకున్న వారు శిక్షార్హులన్నారు. వారికి 10 వేల రూపాయల జరిమానాతో పాటు జైలు శిక్ష వుంటుందన్నారు. లింగనిర్ధారణ వల్ల ఆడపిల్లల శాతం తగ్గుతుందని డాక్టర్ గర భవతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఇఒ వీరనారాయణ, సిహెచ్‌ఒ సుప్రియ, పంచాయతీ సెక్రటరీ చంద్రదీప్, ఎఎన్‌ఎం పద్మావతి, ఆశావర్కర్ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో విద్యాభివృద్ధికి పెద్దపీఠ

**-ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వినతి**

**-వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకుల వినతిని సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే**

**-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ**



ఎమ్మెల్యే సిద్దారెడ్డిని సన్మానిస్తున్న వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు

**నంబులపూలకుంట, జూలై 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వంకమద్ది గ్రామంలోని పాఠశాలకు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి బుధవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు ఎమ్మెల్యే సిద్దారెడ్డిని సన్మానించి పిఆర్‌సిలో మెరుగైన ఫిట్మెంట్, యంటిఎస్ ఉపాధ్యాయులు రెగ్యులరైజ్ చేయాలని, యూపి స్కూళ్ళలో అన్ని సబ్జెక్ట్‌లకు స్కూల్ అసిస్టెంట్‌లను ఇవ్వాలని తదితర సమస్యలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు ఎమ్మెల్యేను కోరడమైనది. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. నాడు-నేడు, గోరుముద్ద, విద్యాకానుక, వసతిదీవెన,అమ్మఒడి వంటి తదితర కార్యక్రమాల ద్వారా కృషి చేస్తున్నారన్నారు. సిఎస్‌ఈ సిలబస్, బైజూస్ ట్యాబ్‌ల ద్వారా పేద విద్యార్థుల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల విషయంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు గంగాధర్‌రెడ్డి, శివయ్య, ఆంజినేయులునాయక్,వెంకటరామిరెడ్డి, మాదర్‌వలి, ప్రసన్న లక్ష్మీ, ఆనందనాయక్, చిన్న రెడ్డెప్ప, శంకర్‌రెడ్డి, పూర్ణ, శ్రీనివాసులు, సుదాకర్‌నాయక్, మహేశ్వరరెడ్డి,బాబ్‌జాన్, ప్రసాద్, వేమాజయప్రతాప్, లోకేశ్వర్‌రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలన దేశంలోనే ఒక రోల్‌మోడల్



ఎమ్మెల్యే సిద్దారెడ్డిని పూలమాలలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

**నంబులపూలకుంట, జూలై 19, ప్రభాతవార్త:**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని వంకమద్ది, పోరెడ్డివారిపల్లి గ్రామాలలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి వారి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వంకమద్ది, పోరెడ్డివారిపల్లి గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆనాడు తన సుధీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అధికారంలో వచ్చిన తర్వాత గడిచిన నాలుగు సంవత్సరాల కాలవ్యవధిలో 98.55 శాతం పైచిలుకు హామీలను అమలుపరిచారన్నారు. లబ్ధిదారుడి కులం, మతం, వర్గం, పార్టీ అని తేడా చూడాకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే చేరవేయడం జరుగుతున్నదన్నారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి సచివాలయ వ్యవల ద్వారా ప్రభుత ్వ పాలనను ప్రజల వద్దకు చేరవేశారన్నారు. గతంలో కుల,ఆదాయ పత్రాలు పొందాలంటే రోజుల తరబడి మండల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ ఇంటి వద్దకే సేవలను అందజేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న పాలన యావత్ దేశం మొత్తం చూసే విధంగా ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి పథంలో నిడిపిస్తున్నారన్నారు. ప్రజల కోసం శ్రమిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి రాబోవు రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వజనికులకు తుపాకీ శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు**



జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు

**బళ్లారి, జూలై19, ప్రభాతవార్త**

జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పౌరులకు నాగరిక తుపాకీ శిక్షణ ఇస్తున్నట్లు, ఈనెల 26వ తేదీ నుంచి ఆగస్టు నెల 6వ తేదీ వరకు ఉదయం 6;30 గంటల నుంచి 8;30 గంటల వరకు తుపాకీ వినియోగంలో శిక్షణ ఇస్తున్నట్లు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తులను సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పొందవచ్చునని, తిరిగి దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి తమ చిరునామా పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 23వ తేదీలోగా అందజేయాలని పేర్కొన్నారు.

అభ్యర్థులు మూడు పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ఆధార్‌కార్డు, ఓటర్‌ఐడీ జిరాక్స్ ప్రతులను దరఖాస్తు ఫారంతో జతచేయాలి. 21 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులకు మాత్రమే శిక్షణ కల్పించడం జరుగుతుంది. శిక్షణకు ఎన్నికైన వారు నియమానుసారం శిక్షణకు హాజరుకావాలని, క్రమశిక్షణ పాటించాలని పేర్కొన్నారు. శిక్షణ సమయంలో క్రమశిక్షణ పాటించని అభ్యర్థులను శిక్షణ నుంచి తొలగిస్తామని తెలిపిన ఆయన, అభ్యర్థులు తప్పనిసరిగా కాళ్లకు షూలు ధరించి రావాలని, దృష్టిలోపం ఉండకూడదని, శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండాలని తెలిపారు. శిక్షణ సమయంలో అభ్యర్థులు నోటు పుస్తకం, పెన్ను తీసుకురావాలని, శిక్షణ ముగింపు సమయంలో పరీక్ష జరిపి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు జారీ చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## సాగునీటి కాలువల స్వచ్ఛతకు రైతుసంఘం డిమాండ్

**బళ్లారి, జూలై19, ప్రభాతవార్త**

తుంగభద్ర ఎల్లెల్సీ కాలువ డి.పి. నం.27 ఉప కాలువలో గడ్డి, కలుపు మొక్కలు, ముళ్ల చెట్లు పెరిగిపోయాయని, కాలువలో నీరు రాక ముందే చెట్లను తొలగించి స్వచ్ఛపరచాలని, ఉప కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని, సాఫీగా తాగునీరు పొలాలకు చేరేలా చూడాలని రైతుసంఘం డిమాండ్ చేసింది. సంఘం జిల్లా అధ్యక్షుడు సంగనకల్ క్రిష్ణ నం.6 కాలువ కార్యనిర్వాహక ఇంజినీర్‌కు బుధవారంనాడు వినతి పత్రం అందజేసి, కాలువనీరు వచ్చేలోగా ఈ కార్యం చేపట్టాలని, రైతుల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంఘం పదాధికారులు శేఖరప్ప, హేమంత్‌రాజ్, హనుమన్నగౌడ, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారం



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, జులై 19 ప్రభాతవార్త**

రూరల్ మండల పరిధిలోని కట్ల తాండాలో నెలకొన్న తాగునీటి సమస్యను ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పరిష్కరించారు. బుధవారం ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని 10 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటారు పైప్‌లైన్ కనెక్షన్, ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కట్ల తాండాలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించే విధంగా ప్రత్యేకమైన చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓబుళరెడ్డిపల్లిలో జగనన్న సురక్ష




దృవీకరణ పత్రాలను అందచేస్తున్న దృశ్యం

**తలుపుల,జులై19,ప్రభాతవార్త**

మండలపరిదిలోని ఓబుళరెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమ సర్పంచ్ సుమియ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు.వీటికి తోడు మరో అడుగు ముందుకేసి నేడు జగనన్న సురక్షా కార్యక్రమాన్ని తీసుకొచ్చారని తెలిపారు.గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను వాలంటీర్ ద్వారా ఉచితంగా అందచేయటం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా 11రకాల సేవలను ఉచితంగా పొందవచ్చున్నారు.తహశిల్దార్ శ్రీదర్,ఎంపిడిఓ కిరణ్‌మోహన్ రావు మాట్లాడుతూ ఈ అవకాశం పేద ప్రజలకు ఎంతో ఊరటనిసుందన్నారు. ప్రజలకు ఇంకాఏమైనా సమస్యలుంటే ఇక్కడికిక్కడే పరిష్కస్తామని తెలిపారు. ఒప్పందం ప్రకారం పదవీకాలం ముగియడంతో ఉప సర్పంచ్ తన పదవికి రాజీనామ చేశారు.ఈ కార్యక్రమలో ఈఓఆర్‌డి శకుంతల ఈ,ఓ మాదవరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర మ్‌న్ రామక్రిష్ణారెడ్డి, దివాన్‌వలి, చెన్నక్రిష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## మిషన్ రాయలసీమ కరపత్రాలు విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**అమడగూరు, జూలై 19 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం తెలుగుయువత ఆధ్వర్యంలో మిషన్ రాయలసీమ కరపత్రాలను విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ యువత విద్యార్థినీ, విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలన్నా, ఉద్యోగాలు రావాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అవి సాధ్యమవుతామన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీసుకున్న మిషన్ రాయలసీమ ప్రణాళిక మంచి నిర్ణయమన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ప్రజల కోసం వ్యవసాయ పరికరాల తయారీ హబ్‌ను, బెంగుళూరు, హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్లో కర్నూల్‌ను కే ంద్రబిందువుగా మారుస్తామని ఉమ్మడి కడప జిల్లాలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దే స్పోర్ట్స్ హబ్‌గా యూనివర్సిటీగా అభివృద్ధి చేస్తామని యువత వలసలకు చెక్ పెట్టి ఉపాధి కల్పిస్తామని చిత్తూరు ఉమ్మడి జిల్లాలో అంతర్జాతీయ పరిశ్రమలు తీసుకొస్తామని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్ హబ్‌గా మారుస్తామని పేర్కొన్నారన్నారు. ఈ కార యక్రమంలో మీసేవా నాగేంద్ర, కృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, దివాకర్‌రెడ్డి, స్టూడియో మూర్తి, భజంత్రీ మూర్తి, మారుతి, అశోక్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముళ్లకంపలను తొలగించుకోండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటనారాయణ

**అమడగూరు, జూలై 19 ప్రభాతవార్త**

అమడగూరు ప్రధాన రహదారికి ఇరువైపులా వున్న ముళ్లకంపలను తొలగించుకోవాలని ఎస్ఐ వెంకటనారాయణ గ్రామస్తులకు సూచించారు. బుధవారం ఆయన మండలంలోని చినగానపల్లి పంచాయతీ నరసన్నగారిపల్లి గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమడగూరు ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్లకంపలు ఏపుగా పెరిగి వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం వుందన్నారు. కావునా గ్రామస్తులు వాటిని తొలగించుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎటువంటి గొడవలకు పాల్పడకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. ఎవరైనా కర్ణాటక మద్యం విక్రయించినా, జూదమాడుతున్నా వెంటనే పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప ్పవని ఎస్ఐ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రహాస్, భార్గవ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యం.అగ్రహారం పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్



రైతుల పొలాల్లో పండ్లతోటల మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ, ఎంపిపి రమణారెడ్డి

**నల్లచెరువు, జూలై 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎం.అగ్రహారం పంచాయతీలో బుధవారం ఉపాధి పథకం క్రింద రైతులకు పండ్లతోటల పెంపకం కోసం అవెన్యూ ప్లాంటేషన్‌ను ఎంపిపి రమణారెడ్డి, ఎంపిడిఓ శకుంతల ప్రారంభించారు. పండ్లతోటలకు నమోదు చేసుకున్న రైతుల పొలాల్లో చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఓ మంజుల, ఈసి బాలునాయక్, టిఏ రవికుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు సానే హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు తమ హక్కుల కోసం నిరాహార దీక్షలు చేయడం బాధాకరం

**- ఆర్సీపి జిల్లా కార్యదర్శి నాగన్న**



నిరాహార దీక్షకు సంఘీబావం తెలియచేస్తున్న ఆర్సీపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, జూలై 19, ప్రభాతవార్త**

సమాజంలో జరుగుతున్న వాస్తవ సంఘటనలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వం పనితీరుపై నితంతరం అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియచేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులు వారి హక్కుల కోసం నిరాహార దీక్షలు చేయడం అత్యంత బాధాకరం అని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నాగన్న ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విలేకరులు ఇంటి పట్టాల కోసం చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం 3వ రోజూ కొనసాగింది. వీరికి మద్దతుగా ఆర్సీపి, సిపిఎం నాయకులు రమణ, సిఐటియు శ్రీరాములు, కుళ్లాయప్ప, టిడిపి నాయకులు రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, మైనార్టీ నాయకులు షబ్బీర్, ఎస్సీ సెల్ శ్రీనివాసులు, సాదీ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచపు ఆంజనేయులు తదితర సంఘీబావం తెలిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుతా ్వనికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్న పాత్రికేయుల పట్ల అధికారులు, పాలకులు వ్యవహారశైలి సరైందికాదన్నారు. ఇంటి పట్టాల కోసం జర్నలిస్టులు రోడ్డు పక్కన టెంట్ వేసుకుని అడుక్కోవాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఇంత కంటే దౌర్భాగ్యమైన పరిస్థితి ఇంకోటి ఉందానని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, పాలకులు స్పందించి తక్షణం ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఆర్సీపి పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలి చేపట్టారు. అర్హులైన పాత్రికేయులకు ఇంటి పట్టాలు వెంటనే మంజూరు చేయాలని నినాదాలు చేశారు. తహశీల్దార్ రామనాథరెడ్డికి వినతిపత్రం అందించి ఇంటి పట్టాలు ఇచే ందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్సీపి నాయకులు బండి శశికుమార్, ఆర్‌వైఎఫ్ అరుణ్, మహిళా నాయకురాలు శివమ్మ, కనకమహాలక్ష్మి, వెంకటేష్; మునియప్ప, నరసింహులుతో పాటు పారిశుద్ధ ్య కార్మికులు పాల్గొన్నారు.

## వేతనాల కోసం పారిశుద్ధ్య కార్మికుల బిక్షాటన



ఎంపిడిఓ కార్యాలయం ముందు బిక్షాటన చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

**ఓబుళదేవరచెరువు, జూలై 19, ప్రభాతవార్త**

సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని కోరుతూ పారిశుద్ధ్య కార్మికులు సిఐటియు మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో బుధవారం ఎంపిడీఓ కార్యాలయం ముందు బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, కార్మికులు మాట్లాడుతూ...కేవలం ప్రభుత్వం ఇచ్చే అరకొర జీతంతో తమ కుటుంబాల్ని పోషించుకుంటున్నామన్నారు. సంవత్సర కాలంగా జీతాలు ఇవ్వకపోతే తమ కుటుంబాల్ని ఎలా పోషించుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు రమణ, కార్మికులు పాల్గొన్నారు.

## పీఎం 15 అంశాల కార్యక్రమాల ప్రగతి వేగవంతం చేయాలి

**- పరిశీలన సభలో ఏడీసీ మహ్మద్‌జుబేరా**



ప్రగతి పరిశీలనసభలో ప్రసంగిస్తున్న ఏడీసీ మహ్మద్‌జుబేరా

**బళ్లారి, జూలై19, ప్రభాతవార్త**

అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమం కోసం రూపొందించిన ప్రధానమంత్రి 15 నూతన అంశాల కార్యక్రమాలను సక్రమంగా, సమర్థవంతంగా అమలు జరపాలని మైనార్టీవర్గాలకు చెందిన వారికి విద్య, కౌశస్యలత, ఉపాధి, ఉద్యోగాలకు తగురీతిలో శిక్షణ కల్పించేందుకు హెచ్చు ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు జిల్లాధికారి మహ్మద్‌జుబేరా అధికారులకు సూచించారు. జిల్లాధికారి కార్యాలయం సభా భవనంలో పీఎం 15 నూతన అంశాల ప్రగతి పరిశీలన సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వపు యోజనల గురించి ప్రజల్లో హెచ్చు జాగృతి కల్పించడం ద్వారా ప్రభుత్వ సౌలభ్యాలు వారికి చేరువలో తీసుకురావొచ్చునని, ఈ నేపథ్యంలో మైనార్టీవర్గాల సముదాయానికి చెందిన అన్నివర్గాలకు అమలుజరిపే కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా కార్యం నిర్వహించాలని చెప్పారు. అల్పసంఖ్యాకుల అభివృద్ధి సంస్థ నుంచి అమలు జరుగుతున్న రుణ సౌలభ్యాలను నిర్ణీత వ్యవధిలోగా లబ్ధిదారులకు అందేలా చూడాలని, ఈ దిశలో నిర్దేశించిన లక్ష్యాన్ని ఎటువంటి లోపదోషాలు లేకుండా పూర్తి చేయాలని పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు సంబంధించి మాట్లాడిన ఆయన ఇంకా చెల్లింపులు జరగని పరిశీలన దశలో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను శీఘ్రగతిన వారి ఖాతాలకు జమ చేయాలన్నారు. ఆధార్‌సీడింగ్ సమస్య, స్కాలర్‌షిప్ టెక్నికల్ సమస్యలు ఉన్నపక్షంలో వాటిని చక్కదిద్ది అకౌంట్‌లకు డబ్బులు జమ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతినెలా జరిగే ఉద్యోగ మేళాలో మైనార్టీవర్గాల అభ్యర్థులు ఏప్రిల్ 1వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు మొత్తం 4,145 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారు. ప్రభుత్వరంగంలో 01 పోస్టు, ప్రయివేట్ సెక్టారులో 17 మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందినట్లు జిల్లా ఉద్యోగ, ఉపాధిశాఖ అధికారులు సభకు తెలిపారు. జిల్లా ఉద్యానవనశాఖ నుంచి ఎటువంటి నిధులు విడుదలగాకపోయినా కేటాయించిన నిధుల్లో 15 శాతం నిధులు వెచ్చించి తోటల పెంపకం కార్యకలాపాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు సభకు సంబంధితశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంలో అల్పసంఖ్యాకుల సంక్షేమశాఖ జిల్లాధికారి విట్టోబా, జిల్లాస్థాయి వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

